క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయం రైతులకు మేలు



ఆహార ఉత్పత్తులను విక్రయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొండపి: ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన పంటలకు మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలు పొందవచ్చని యూనిట్ ఇన్‌చార్జి రంజిత్ అన్నారు. మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన వివిధ యూనిట్లలో ఏటీఎం మోడల్ ద్వారా పండించిన పంటలను విక్రయించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి పంటల సాగు చేయడానికి ముందుకు రావాలన్నారు. సహజ సిద్దంగా పండించిన ఆహార ఉత్పత్తులను తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాల్లో కిచెన్ గార్డెన్ వేసుకొని ప్రకతి వ్యవసాయం ద్వారా పంటలు పండించుకోవచ్చన్నారు. ఎల్2 మాధవ ఐసీఆర్పీలు గౌతమి, తిరుమల, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత



బాబురావును సన్మానిస్తున్న సర్పంచ్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కనిగిరిరూరల్: మండలంలోని ఏరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు మానవతా సేవా సమితి కార్యదర్శి కోమటి గుంట్ల బాబురావు సోమవారం రూ 15 వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందజేశారు. అనంతరం బాబురావును ఘనంగా సన్మానించారు. సర్పంచ్ దమ్ము వెంకటయ్య, హెచ్‌ఎం సాంబశివ ప్రసాద్, విశ్రాంత ఎంఈఓ వీరంరెడ్డి నాగిరెడ్డి, పగడాల బాబురావు, ఆటో జగన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజయ్యపేట మత్స్యకారులకు కరేడు రైతుల మద్దతు



రాజయ్యపేట మత్స్యకారులకు మద్దతు తెలుపుతున్న కరేడు గ్రామ రైతులు

ఉలవపాడు: బల్క్ డ్రగ్ పార్కు వద్దంటూ ఉద్యమం చేస్తున్న అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకారులకు కరేడు రైతులు మద్దతు ప్రకటించారు. సోమవారం కరేడు గ్రామంలో సమావేశమై సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ.. రైతులు తమ భూముల కోసం పోరాటం చేస్తుంటే మద్దతు ఇస్తున్న వివిధ పార్టీల నాయకులను అడ్డుకోవడం, బంధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజయ్యపేటకు వెళ్లడానికి హైకోర్టు ఆర్డర్ తీసుకువచ్చినా పోలీసులు ధిక్కరించి రామచంద్రయాదవ్‌ను అడ్డుకోవడం బాధాకరమన్నారు. రైతులను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నట్టేట ముంచుతున్నారని ధ్వజమెత్తారు. పారిశ్రామికవేత్తల కోసం సారవంతమైన రైతుల భూములను అప్పగించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అడ్డగోలు భూసేకరణకు వ్యతిరేకంగా విజయవాడలో లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజయ్యపేట మత్స్యకారులు, రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో కలికి శివారెడ్డి, మల్లవరపు శ్రీనివాసులు, బూదె రమణయ్య, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై నిరసన పోరు

- కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతోంది
- ప్రభుత్వ తీరుపై మహిళల మండిపాటు
- ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని అధికారులకు వినతి



కనిగిరి నిరసన ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

కనిగిరిరూరల్: ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని నకిలీ మద్యం తయారీకి కుటీర పరిశ్రమగా మార్చిందని పలువురు నేతలు ధ్వజమెత్తారు. నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న టీడీపీ నాయకుల వైఖరి, కూటమి ప్రభుత్వ మద్యం విధానాలకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సోమవారం కనిగిరిలో నిరసన పోరు చేపట్టారు. స్థానిక పామూరు బస్టాండ్‌లోని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుంచి పామూరు బస్టాండ్, ఓవీ రోడ్డు, మీదుగా ఒంగోలు బస్టాండ్‌లోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిప్రతాన్ని ఎక్సైజ్ సీఐ ఆర్ విజయభాస్కర్‌రావుకు అందచేశారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నకిలీ మద్యం సరఫరా చేస్తోందని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో మద్యం గ్రామాల్లో ఏరులై పారుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందచేస్తే.. కూటమి ప్రభుత్వంలో ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూమ్‌లు, బార్లు, బెల్టుషాపుల పై ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం వెనుక ఎంత పెద్ద వారున్నా తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ మద్యం పై తక్షణం సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ లిక్కర్ పాలసీ అట్టర్ ప్లాప్ అయ్యిందన్నారు. గతంలో మాదిరిగా పాత లిక్కర్ పాలసీ అమలు చేయాలన్నారు. ప్రజలు నకిలీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోవద్దని హితవు పలికారు. పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, మున్సిపల్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టి పేరుతో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. నకిలీ మద్యంతో కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో నకిలీ, కల్తీ మద్యం రాజ్యమేలుతుందన్నారు. పర్మిట్ రూంలు, బెల్టుషాపులతో మద్యాన్ని విచ్చలవిడిగా తాగిస్తూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ తమ్మినేని సుజాతరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపుల పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో చిల్లర కొట్ల మాదిరిగా బెల్టుషాపులు నడుస్తున్నాయని ఆరోపించారు. మద్యం విక్రయాల వేళలు తగ్గించాలని, నకిలీ మద్యం అమ్మకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. గుడులు, బడులు, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వైన్ షాపులు, బార్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ అంగన్‌వాడీ విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు అయిమల్ల నాగమణి, మహిళా నాయకులు ఎస్‌కే జమీలా, కస్తాల బేబి, పందిటి లక్ష్మీ, ఇండ్లా భాను, ఆర్ సుస్మిత, ఎం భారతి, ఎస్‌కే షకీలా, ఎస్ మహేశ్వరి, ఎం రాధ, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్, మాజీ ఎంపీపీలు భువనగిరి వెంకటయ్య, బత్తుల అంజయ్య, రాచపుడి మాణిక్యరావు, పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, యక్కంటి శ్రీను, జీ బొర్రారెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఎస్‌కే రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, కటికల వెంకటరత్నం, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, ఎస్ మోహన్ రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, ఎస్‌కే నాయబ్‌రసూల్, ఎస్‌కే బుజ్జీ, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, శ్రీరాం శ్రీనివాసులు, తాతపుడి రాము, ఎండ్లూరి సాల్మన్, అబ్రహం లింకన్, ఎల్ తిరుపతిరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, ఎం శ్రీహరిరెడ్డి, పోలక సిద్దారెడ్డి, ఎస్‌కే రహీం, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జి.అనిల్ కుమార్, పాలగుల్లు మల్లికార్జునరెడ్డి, మద్ది తిరుపతయ్య, ఎస్ మధుసూదన్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, సిగా కృష్ణారావు, టి.సురేష్, టి.నాని, గంజి రవీంద్రారెడ్డి, సంగు వెంకటేశ్వరరెడ్డి, బత్తుల మాలీ, గోనా జేమ్స్, దరిశి సుబ్రహ్మణ్యం, పాలిచర్ల రహీం, ఎస్‌కే జిలాని, ఖాశింసా, రహిమాన్, పలుకూరి భాస్కర్, ఉమాశంకర్‌రెడ్డి, దరిశి ఫణికుమార్, ఇసాక్, దద్దాల రాములు, మహేంద్రారెడ్డి, యాకోబు, పల్నాటి భాస్కర్‌రెడ్డి, రామనబోయిన శ్రీను, భూమిరెడ్డి కొండారెడ్డి, గ్యాస్ సందాని, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మీ, పక్కన పులి శాంతి, సుజాత,



ఎక్సైజ్ సీఐకు వినతి పత్రం అందచేస్తున్న మహిళా నేతలు, పార్టీ నాయకులు

ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం



పామూరు నుంచి నిరసనకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పామూరు: మద్యం బెల్ట్ దుకాణాలు, కల్తీ మద్యం ప్రజల ప్రాణాలుతీస్తున్నాయని ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్, నెల్లూరుజిల్లా ఇన్‌చార్జ్ జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. కల్తీమద్యం, మద్యంబెల్ట్ దుకాణాలు, కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ సోమవారం కనిగిరి ఎక్సైజ్ కార్యాలయంవద్ద తలపెట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువాహనాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు. కార్యక్రమంలో గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా, జె.గోవిందయ్య, షేక్.నాయబ్‌రసూల్, శ్రీరామ శ్రీనివాసులు, పందిటి లక్ష్మి, షేక్.జమీలా, యం.అనంతరెడ్డి, చింతంరెడ్డి బాలిరెడ్డి, కే.రామసుబ్బారెడ్డి, ఎలికా అచ్చయ్య, షేక్.రసూల్, తాతపూడి రాము, పోతుల రమేష్, గాజులపల్లి బాబు, షేక్.రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు ఉంటాయి.. అధికారులుండరు



మీకోసం లో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న దృశ్యం

కొండపి:

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలివిమాలిన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అసలు సమస్యలు వినడమంటేనే మహా చిరాకు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇందుకు ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించే మీకోసం కార్యక్రమమే నిదర్శనం. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి అధికారులెవ్వరూ పాల్గొనలేదు. అయితే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నట్లు పుస్తకాలు సంతకాలు చేసి వెళ్లిపోయారు. మండలంలోని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలను తీర్చమని చెప్పేందుకు వచ్చే మీకోసం కార్యక్రమానికి అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అర్జీదారులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు. వారానికి ఒక్కరోజు మాత్రమే నిర్వహించే కార్యక్రమంపై అధికారులకు ఎంత నిర్లక్ష్యం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. అన్ని శాఖల అధికారులు అర్జీదారులకు అందుబాటులో ఉండాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. తహసీల్దార్ మాత్రమే అందుబాటులో ఉండి అర్జీదారులు నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన మీ కోసంలో 3 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శీలం శ్రీనివాసరావు తెలిపారు.

అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



వీఆర్ఓల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

హనుమంతునిపాడు: అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు ప్రజా వేదికలో వచ్చిన సమస్యల్లో 137 అర్జీలు భూ సమస్యలపై ఉన్నాయన్నారు. వీటిలో 25 అర్జీలు మాత్రమే పరిష్కారం అయ్యాయన్నారు. మిగిలిన అర్జీలకు సంబంధించిన వీఆర్ఓలు ఆయా గ్రామాలకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. అర్జీదారుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఇటీవల కనిగిరిలో జరిగిన కలెక్టర్ సమక్షంలో జరిగిన ప్రజా వేదికలో మండలానికి సంబంధించి 87 అర్జీలు వచ్చాయన్నారు. వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. భూ సమస్యకు సంబంధించిన అర్జీలు పెండింగ్ ఉండకుండా చూడాలన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

పొన్నలూరు: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ పుల్లారావు హెచ్చరించారు. మండలంలోని బోగనంపాడు పంచాయతీ పరుచూరివారిపాలెం సర్వే నంబర్‌లో 63లో ఆక్రమితకు గురైన 50 సెంట్ల పశువుల పోరంబోకు భూమిలో సోమవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరుచూరివారిపాలెంలో పశువుల పోరంబోకు భూమి 50 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆక్రమిత భూమిని పరిశీలించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. సర్వే నంబర్ 63లో మరి కొంతమేర ప్రభుత్వ ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయని, త్వరలో విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కనిగిరిరూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకుడు ఎస్‌కే ఖాశింవలి అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఖాశింవలి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 3 నుంచి సమ్మె బాట చేపడతామన్నారు. సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా ఇంజినీరింగ్ సిబ్బందికి వేతనాలు పెంచి చెల్లింపులు ఇవ్వాలని, విధుల్లో మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఆప్కాస్‌లో నమోదు చేయాలని, కరోనా సమయంలో తీసుకున్న అదనపు కార్మికులను ఆప్కాస్‌లో నమోదు చేసి జీతాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు, నూనె, సబ్బులు, పనిముట్లు అందచేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందచేశారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి కోటయ్య, ఎస్‌కే ఖాదర్‌వలి, నాసర్, కిరణ్, రవి, మస్తాన్‌వలి, ఇమాం హుస్సేన్, మధుబాబు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓలు

పామూరు: ఉపాధ్యాయులుగా నూతనంగా వి. ధుల్లో చేరిన వారు అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని ఎంఈఓలు పి.కోటిరెడ్డి, గరికపాటి కరుణకుమారి అన్నారు. స్థానిక పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన 20 మంది స్కూల్ అసిస్టెంట్‌లతో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓలు మాట్లాడుతూ ప్రస్తుతం సిలబస్ పూర్తిపై దృష్టి సారించి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరితగతిన మిగతా సిలబస్ పూర్తిచేయాలని సూచించారు. విద్యార్థుల హాజరుశాతం పెంపు, ఉత్తీర్ణతా శాతం పెంపుపై దృష్టి సారించి పాఠశాలలకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్థానిక ఎస్‌ఎంసీ చైర్మన్ గుత్తి కొండలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



తూర్పునాడుపాలెం పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు

టంగుటూరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ ఆనందరావు అన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం క్లస్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం ఎంఈఓలు చెల్లి ఆనందరావు, తన్నీరు మహతి బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఏ 2 పరీక్షల విధానాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో హెచ్‌ఎం సుధారాణి ఏర్పాటు చేసిన గార్డెన్ కిచెన్ పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో చెట్లు నాటి వాటిని పెంచడం బాగుందని పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

అనుమతులు లేకుండా బ్యార్నీలు నిర్మించరాదు



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: బోర్డు అనుమతి లేకుండా బ్యార్నీలు నిర్మించరాదని, వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే అనుమతులు లేకుండా నిర్మించిన వారికి నోటీసులు జారీ చేశామని వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జమ్ములపాలెం, తుమాడు గ్రామాలకు చెందిన రైతులు 1060 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 854 కొనుగోలు చేసి 206 బేళ్లను తిరస్కరింఛారు. గరిష్ట ధర రూ.316, కనిష్ట ధర రూ.70, సరాసరి ధర రూ.226.36 పలికింది. వేలంలో 42 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

కొండపిలో...

కొండపి: సర్థానిక వేలం కేంద్రంలో సోమవారం జరిగిన వేలంలో సరాసరి ధర ఒక్కసారిగా రూ.188.60కి పడిపోయింది. కొన్ని రోజులుగా రూ.220, రూ.230 పలికిన ధర ఒక్కసారిగా రూ.188కి పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని బేళ్లను నాణ్యమైన ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన వేలంలో క్లస్టర్ పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలెం ముక్కోటిపాలెం, తాటాకులపాలెం, వెంకటకృష్ణాపురం గ్రామాల రైతులు 1331 బేళ్లను తీసుకురాగా 1062 బేళ్లను కొనుగోలు చేసి 269 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.315, కనిష్ట ధర రూ.70గా నమోదైంది. వేలంలో 16 కంపెనీలు పాల్గొన్నాయి.

నలుగురు జూదరుల అరెస్టు

లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీలోని కొత్తచెరువు సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. నిందితుల నుంచి రూ.20,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, జూద శిబిరాలు నిర్వహిస్తే సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

ఆరంభం నుంచి అదే తీరు..!

- రోజురోజుకీ తగ్గుతున్న లోగ్రేడు పొగాకు ధరలు
- పట్టించుకోని ప్రభుత్వం, బోర్డు అధికారులు



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహనాధికారి శ్రీనివాసరావు



టంగుటూరులో వేలం కెంద్రంలో తిరస్కరణ బేళ్లను తీసుకొనిపోతున్న రైతు

టంగుటూరు: పొగాకు వేలం ప్రారంభం నుంచి రైతుల వేదన అరణ్య రోదనగానే మారింది. రోజు రోజుకు దిగజారుతున్న ధరలను చూడటం తప్ప రైతులు ఏం చేయలేకపోయారు. ప్రస్తుతం వేలం చివరి దశకు చేరుకుంది. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వ్యాపారులు, బోర్డు అధికారులు కుమ్మక్కై రైతులను నిలువునా దోచుకుంటున్నారు. వేలం ప్రారంభంలో లో గ్రేడ్ పొగాకు రూ.260 పలికితే..ప్రస్తుతం రూ.70 పడిపోయింది. 10 రోజుల వ్యవధిలోనే కేజీకి రూ.30 వరకు తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పొగాకు రైతులు భారీగా నష్టాలు మూటగట్టుకున్నారు. ఉన్న కొద్ది పాటి పొగాకును సైతం నిత్యం ధరలు తగ్గిస్తూ తమను దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలం ప్రక్రియలో బయర్లు లోగ్రేడు పొగాకు వైపు కన్నెత్తి చూడపోవడంతో ప్రతి రోజు వందల సంఖ్యలో తిరస్కరణకు గురవుతున్నా. లోగ్రేడు పొగాకు కొనపోవడం, ధర తగ్గడం వంటివి జరుగుతున్నా పొగాకు బోర్డు అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం పొగాకు కంపెనీ ప్రతినిధులతో, రైతులతో సమావేశాల నిర్వహించిన దాఖలాలు లేవు. పొగాకు బోర్డు అధికారులు మాత్రం వారానికి ఒక రోజు తూతూమాత్రంగా వేలం ప్రక్రియని పరిశీలించి, ఫొటోలు దిగి బోర్డు ఉన్నాధికారులకు పంపుకోవడమే తప్ప పొగాకు కంపెనీలు ఎందుకు లోగ్రేడు కొనడం లేదు, ధర ఎందుకు తగ్గిస్తున్నారని అడిగిన దాఖలాలు లేవని రైతులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద కంపెనీల ప్రతినిధులు మాత్రం వారికి ఇష్టం వచ్చిన ధరకు పొగాకు బేళ్లు విక్రయిస్తూ, పొగాకు ధర పెరగకుండా చిన్న చిన్న కంపెనీలపై పెత్తనం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. తగ ఏడాది కంటే పొగాకు బ్యారీన్, పొలం కౌలులు, కూలీల ఖర్చులు ఎక్కువ అయ్యాయి. దానికి తోడు పంట దిగుబడి కూడా తగ్గడంతో నష్టాలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పొగాకు బోర్డు అధికారులు అన్ని కంపెనీల ప్రతినిధులు వేలం ప్రక్రియలో పాల్గొనేలా చేయాలని, పొగాకు ధరలపై ఆలోచించాలని రైతులు కోరుతున్నారు.

భారీ నష్టాలు మూటగట్టుకున్నాం



పొగాకు వ్యాపారస్తులు వారికి ఇష్టం వచ్చిన రీతిలో కొనుగోలు చేస్తున్నారు. హైగ్రేడ్ పొగాకు కొనుగోళ్లలో చూపిన చొరవలో గ్రేడు కొనుగోళ్లలో కనిపించడం లేదు. దీంతో ప్రతి రోజు వందల సంఖ్యలో లోగ్రేడు పొగాకు తిరస్కరణకు గురవుతున్నాయి. దీంతో భారీ నష్టాలు మూటగట్టుకున్నాం.

– రాయిండ్ల వెంకట నారాయణ, పొందూరు

తిరస్కరణ బేళ్లే అధికం



వేలం కేంద్రానికి తీసుకువచ్చిన పొగాకు బేళ్లు అధిక సంఖ్యలో తిరస్కరిస్తున్నారు. తిరస్కరణకు గురైన పొగాకు బేళ్లు ఇంటికి తీసుకోపోయి తీసుకొని వస్తే తూకంలో తేడాలు వస్తాయి. బాడుగ ఖర్చులు రూ.1000 మేర నష్టపోతున్నాం.

కాకుమాని కోటేశ్వరరావు, జమ్ములపాలెం

టంగుటూరు వేలం కేంద్రంలో .....

టంగుటూరు వేలం కేంద్రానికి ఇప్పటి వరకు 1,32,896 పొగాకు బేళ్లను వేలం కెంద్రానికి తీసుకొని రాగా, 1,03,560 బేళ్లను కొనుగొలు చేసి 27,538 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.346, కనిష్ట ధర రూ.29 పలకగా సరాసరి ధర రూ.239.25గా నమోదైంది.